www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

హైదరాబాద్, సంపుటి : 3 సంచిక: 313 శుక్రవారం 5-12-2025 ఎడిటర్ : చెంగపాంగు సైదులు పేజీలు : 6 వేల:5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam

## మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శనీయం



3వ పేజీలో..

## ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలందించారు



5లో..



ఇప్పుడున్న పరిస్థితుల్లో...

## రిజర్వేషన్లపై జోక్యం చేసుకోలేము

### పిటిషన్లపై విచారణలో హైకోర్టు స్పష్టీకరణ

హైదరాబాద్ డిసెంబరు 4 (భద్రాద్రి న్యూస్):

పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. చట్టప్రకారం ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్ల వ్యవహారంలో దాఖల్కైన ఆరు పిటిషన్లపై విచారించిన హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. ఎస్సీ, ఎస్టీ జనాభా లేని చోట కూడా ఆయా కులాలకు వార్డుమెంబర్లు, ..మిగతా 2లో

అన్నమయ్య జిల్లా కేంద్రంగా

## రాయచోటి

### గెజిట్ విడుదల చేయడంపై మంత్రి హర్షం

### రాయచోటిలో భారీ ర్యాలీ నిర్వహించిన మండిపల్లి

2

# భారత్ చేరుకున్న... మన పెద్దన్న

రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీ సమీపంలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసానికి ప్రయాణమయ్యారు.

## అమెరికా ఆంక్షల నేపథ్యంలో పుతిన్‌కు స్వయంగా స్వాగతం పలికిన ప్రధాని

- ఇరువురు నేతలు కలసి ప్రధాని నివాసానికి చేరిక
- 78 ఏళ్లుగా ఇరుదేశాల మధ్య దృఢమైన బంధం
- నేడు రాష్ట్రపతి భవన్ లో అధికారిక స్వాగతం
- హైదరాబాద్ హౌస్ లో ఇరుదేశాల శిఖరాగ్ర సమావేశం
- ఫైటర్ జెట్లతోపాటు పలు కీలక అంశాలపై చర్చలు
- 30 గంటల పాటు భారత్ లో ఉండనున్న పుతిన్
- ఎనిమిది మంది మంత్రుల బృందంతో వచ్చిన రష్యా అధ్యక్షుడు





న్యూఢిల్లీ డిసెంబరు 4(భద్రాద్రి న్యూస్):

ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా రెండు రోజుల పాటు ఇండియా పర్యటనకు వచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ ఆయనను స్వయంగా ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతించారు. పుతిన్ 23వ ఇండియా%-%రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. రెండు దేశాల మధ్య రక్షణ, వాణిజ్య రంగాలలో పలు కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభానికి కొన్ని నెలల ముందు 2021 డిసెంబరులో పుతిన్ చివరిసారి దిల్లీలో పర్యటించారు. ఆ తర్వాత ఆయన మన దేశానికి రావడం ఇదే తొలిసారి. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు అమలు చేస్తున్న వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పుతిన్ కు ప్రధాని మోదీ ప్రైవేటు విందు ఇవ్వనున్నట్లు సమాచారం. శుక్రవారం ఇరునేతలు ఇండియా%-%రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలు రక్షణ, వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. భారత్‌తో సంబంధాలు, సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి రష్యా ఎదురు చూస్తోందని పుతిన్ ఇప్పటికే తెలిపారు. ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం తదితర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్ నుంచి దిగుమతులు ..మిగతా 2లో



ఏడాదిలోపు... ఆదిలాబాద్‌లో

## ఎయిర్ పోర్టు

- సర్పంచులుగా మంచోళ్లను ఎన్నుకుంటే అభివృద్ధి బాధ్యత తీసుకుంటాను
- ఎయిర్‌పోర్టు నిర్మించి పరిశ్రమలు రప్పిస్తాం
- యూనివర్సిటీ ఏర్పాటుకు తక్షణ హామీ
- రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఆదిలాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ వెల్లడి

ఆదిలాబాద్ డిసెంబరు 4 (భద్రాద్రి న్యూస్):


ఆదిలాబాద్ జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయిర్ పోర్టు, యూనివర్సిటీ, తుమ్మడిహట్టి ద్వారా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తనలదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానించారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల ..మిగతా 2లో

## రాజకీయాల్లో గెస్ట్ పాత్రను పోషిస్తున్న జగన్

### జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు

2

# ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలకు... పెట్టుబడుల బోర్డు ఆమోదం



- పెట్టుబడులపై పోర్టల్ ద్వారా నిరంతర పర్యవేక్షణ
- విశాఖపట్నం సమ్మిట్‌లో 30శాతం గ్రౌండ్ అయితే అద్భుతాలు సాధించినట్లే
- చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం
- వివరాలు వెల్లడించిన మంత్రులు భరత్, దుర్గేశ్

అమరావతి డిసెంబరు 4 (భద్రాద్రి న్యూస్):

ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద ఆరు కంపెనీలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయించారు. నిర్ణీత కాలపరిమితిలో ఎంవోయూల అమలుకు వీలుగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రులు టీజీ భరత్, కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. సీఐఐ సదస్సు, అంతకుముందు ఒప్పందాల్లో 50శాతం మేర ప్రక్రియ మొదల్కైనట్లు తెలిపారు. పెట్టుబడుల ద్వారా 16.13 లక్షల మందికి ఉపాధి కలగనుంది. దావోస్ ఫోరమ్‌కు ముందే వీల్కైనన్ని శంకుస్థాపనలు జరగాలని ..మిగతా 2లో



## రోశయ్య, బాల సుబ్రహ్మణ్యం దేశ సంపద

- బాలసుబ్రమణ్యం విగ్రహాలను అడ్డుకోవడం దారుణం
- రోశయ్య వర్ధంతి సభలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

హైదరాబాద్ డిసెంబర్ 3 (భద్రాద్రి న్యూస్):

తెలంగాణ సెంటిమెంట్‌తో భారత రాష్ట్ర సమితి రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రాంతానికి చెందిన వారు కాదనిమహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నగరంలోని రవీంద్ర భారతిలో ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభలో మహేష్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. బాలసుబ్రహ్మణ్యం విగ్రహం రవీంద్ర భారతిలో పెడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. సెంటిమెంట్ రగల్చి ..మిగతా 2లో

క్వాంటం టెక్నాలజీలో...

## తెలంగాణ గ్లోబల్ లీడర్

- రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని శాసించనున్న ఏఐ
- 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి ప్లాన్
- వేయికోట్ల రూపాయలతో స్టార్టప్ లను ప్రోత్సహిస్తాం
- నీతి ఆయోగ్ క్వాంటం సదస్సులో భట్టి, శ్రీధర్ బాబు



హైదరాబాద్ డిసెంబరు 4(భద్రాద్రి న్యూస్):

రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ ప్రపంచాన్ని శాసిస్తుందని డిప్యూటీ సీఎం విక్రమార్క పేర్కొన్నారు. అయితే, తెలంగాణ 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి చేరుకోవాలని ప్లాన్ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన క్వాంటం పవర్డ్ ఎకానమీ స్ట్రాటజీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ క్వాంటం టెక్నాలజీ గురించి దేశం చర్చిస్తుంది. దాని ఆవిష్కరణకి తెలంగాణను ఎంచుకున్నందుకు నీతి ఆయోగ్ కి ధన్యవాదాలు చెప్పుకొచ్చారు. డిజిటల్, టాలెంట్ కి హైదరాబాద్ కి కేంద్రంగా మారింది ..మిగతా 2లో

# విశాఖ స్టీల్‌పై అప్పుడో మాట.. ఇప్పుడో మాట

### సేవ్ ఆంధ్రా కార్యక్రమంలో వైఎస్ జగన్



అమరావతి డిసెంబర్ 3 (భద్రాద్రి న్యూస్):

నాణెనికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని వైసిపి అధినేత వైఎస్ జగన్ అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని.. రైతులు పరిస్థితి చూస్తుంటే సేవ్ ఆంధ్రప్రదేశ్ అన్నట్టుగా ఉందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ' సేవ్ ఆంధ్రా ' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో జగన్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా రైతులను సంతోషపెట్టాలి.. రైతు సంతోషంగా ఉంటేనే రాజ్యం సంతోషంగా ఉంటుందన్నారు.పండుగలా ఉండాల్సిన వ్యవసాయాన్ని చంద్రబాబు హయాంలో దండగలా మారింది. మొంథా తుపాను ఇంకా కళ్లముందే కదలాడుతోంది. మొంథా తుపానుపై ఎంత బిల్డప్ ఇచ్చారో చూశాం. మొంథా తుపాన్ పీకను పట్టుకుని విసిరేసిట్లు బిల్డప్‌ఇచ్చారని అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. మా ..మిగతా 2లో

తొమ్మిది మంది మహిళలతో పాటు...

## 18 మంది మావోల మృతి

### ఈ ఎన్కౌంటర్‌లో ముగ్గురు డి ఆర్ జి జవాన్ల మృతి

చింతూరు డసెంబర్ 4 (భద్రాద్రి న్యూస్):

చతిస్గడ్ రాష్ట్రంలో బైరంగడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోనిఇదే సంఘటనలో ముగ్గురు డి ఆర్ జి జవాన్లు మృతి కచిల్వార్- పోటేనార్ గ్రామాల మధ్య అడవిలో బుధవారం జరిగిన ఎన్కౌంటర్లో 9 మంది మహిళలతో పాటు 18 మంది మావోయిస్టులు మృతి చెంది నట్లు బస్తరు ఐజీ సుందర్ రాజ్ పి పేర్కొన్నారు. వీరితోపాటు ఆయుధాలు మందు గుండు ..మిగతా 2లో



హిడ్మాది బూటకపు

## ఎన్‌కౌంటర్

- హిడ్మాతో పాటు శంకర్‌లకు చిత్రహింసలు
- చికిత్స కోసం విజయవాడకు వెళితే పట్టుకుని కాల్చివేత
- దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ ప్రకటన

2

# ఏడాదిలోపు... ఆదిలాబాద్‌లో ఎయిర్ పోర్టు

**మొదటి పేజీ తరువాయి...**

వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పుకొచ్చారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి,పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. సంక్షేమం%-%అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నాం. రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం.. ప్రజల దీవెన, దేవుడి సంకల్పం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాల కతీతంగా కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదు. ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశాం. ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో గత పదేళ్లలో అది నెరవేరలేదు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్%-%2047 డాక్యుమెంటరీ రూపొందించాం. పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం అని అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంద్రవెల్లి స్ఫూర్తిగా ఈ ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించానని అన్నారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టాను. ఆదిలాబాద్‌కు సాగునీరు అందేలా ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టును వైఎస్ఆర్ చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. మూడేళ్లకే కాళేశ్వరం కూలింది. ప్రజల సొమ్ము దోచుకుని అక్రమ సొమ్ము కోసం ఇవాళ ఆ కుటుంబంలో గొడవలు పడుతున్నారు. అంబేద్కర్ ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్దే నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తాం. ఎన్నికల ఉత్సవం పూర్తి కాగానే మరో 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సీఎం హామీ ఇచ్చారు. తమ్మిడి హట్టి దగ్గర ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టు కట్టి తీరుతామని స్పష్టం చేశారు.ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి తానే వస్తానని తెలిపారు. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గనులు ఉన్నాయని వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి.

# హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్



**విశాఖపట్నం డిసెంబరు 4 (భద్రాద్రి న్యూస్):**

మావోయిస్టు కీలక నేత హిడ్మా ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ మరో సంచలన లేఖను విడుదల చేసింది. హిడ్మాది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్ అంటూ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో లేఖ విడుదల్కొంది. హిడ్మాతో పాటు శంకర్లను పట్టుకుని చిత్రహింసలు పెట్టి చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి చెందిన కొందరు కలప వ్యాపారుల ద్రోహం వల్లనే వీళ్ళు దొరికి పోయారని మండిపడ్డారు. అనారోగ్యంతో ఉన్న హిడ్మా, శంకర్లు చికిత్స కోసం విజయవాడకు వెళ్లినట్లు చెప్పారు. కలప వ్యాపారులతో కలిసి విజయవాడకు వెళితే వాళ్ళని పట్టుకున్నారన్నారు. వారం రోజుల పాటు చిత్రహింసలకు గురిచేసి ఆంధ్రా పోలీసులు చంపేశారని ఆరోపించారు. హిడ్మా, శంకర్ల ఎన్‌కౌంటర్లపై సమగ్ర దర్యాప్తు చేయాలని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ లేఖలో స్పష్టం చేశారు. కాగా గత నెలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో రెండు%ష్ట్ర% భారీ ఎన్‌కౌంటర్లు జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 18న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావో కీలక నేత హిడ్మాతో పాటు ఆయన భార్య, పలువురు అనుచరులు హతమవ్వగా, నవంబర్ 19న జరిగిన ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ శంకర్ సహ ఆరుగురు మృతి చెందారు.

## ఎపిలో జగన్ ఎన్నిరోజులుంటున్నారు

**విజయనగరం డిసెంబరు 4 (భద్రాద్రి న్యూస్):**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవి పోయిన తర్వాత ఏపీలో జగన్ ఎన్ని రోజులు ఉన్నారో చెప్పాలని అన్నారు. ఆయన తమ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని సవాల్ విసిరారు. గురువారం విజయనగరంలో హోంమంత్రి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో హోంమంత్రి అనిత మాట్లాడారు. జగన్ హయాంలో ప్రజా సమస్యలను పరిష్కరించకుండా గాలికొదిలేశారని మండిపడ్డారు. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లోగా డబ్బులు జమ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. టిడ్కో ఇళ్లు పేదలకు అందకుండా చేసిన పాపం జగన్‌దని లబ్దిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదని తెలిపారు. ఆయుధాలు విడిచిపెట్టి మావోయిస్టులను లొంగిపోవాలని కోరుతున్నామని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను అడ్డుకోలేమని, ఆపదలో ఉన్న వారిని సకాలంలో ఆదుకుంటామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## ధూమపానం కన్నా... విషపూరితంగా మారిన ఢిల్లీ కాలుష్యం

**న్యూఢిల్లీ డిసెంబరు 4 (భద్రాద్రి న్యూస్):**

లోక్‌సభలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ హెల్త్ సెక్యూరిటీ సెస్, నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. రెండు ప్రయోజనాల రీత్యా కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఒకటి ఆరోగ్య భద్రత, రెండు జాతీయ భద్రత ఈ రెండు అంశాలపై ఈ బిల్లును రూపొందించినట్లు సీతారామన్ తెలిపారు. ఆరోగ్యానికి హాని కలిగించే వస్తువులపైనే ఉదాహరణకు పాన్ మసాలా వంటి వస్తువులపై పన్ను విధించబడుతుందని ఈ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నిర్మలాసీతారామన్ స్పష్టం చేశారు. కాగా, ఈ బిల్లును ప్రతిపక్ష ఎంపీలు వ్యతిరేకించారు. ప్రభుత్వం ధూమపానం చేసేవారిపై పన్ను విధిస్తుంటే ఢిల్లీ గాలి మాత్రం మరింత విషపూరితంగా ఉందని సిపిఐ(ఎం) ఎంపీ శివదాసన్ ఎద్దేవా చేశారు. దీనిపై ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే స్పందించారు. ఈ బిల్లుని తేవడం మంచిదే కానీ, సెస్ రూపంలో పన్నులు ఎందుకు వసూలు చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. దీని ద్వారా పన్నుల ద్వారా ఆదాయం పెరుగుతుంది. కానీ ఈ ఆదాయం రాష్ట్రాలకు అందదు అని కేంద్రంపై ఆమె ఆరోపించారు. బిల్లు చర్చ సందర్భంగా బీడి మాత్రం 40 శాతం స్లాబ్‌లోకి వెళ్లలేదు. 28 శాతం స్లాబ్ లేనందున బీడి 18 శాతం శ్లాబ్ కిందకి వచ్చిందని నిర్మలా సీతారామన్ అన్నారు.

## అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి

**రాయచోటి డిసెంబరు 4 (భద్రాద్రి న్యూస్):**

అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసాగిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాయచోటిని జిల్లా ప్రధాన కేంద్రంగా కొనసాగిస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడాన్ని స్వాగతిస్తూ, ప్రైవేట్ విద్యాసంస్థల జేఏసీ ఆధ్వర్యంలో రాయచోటిలో భారీ కృతజ్ఞతా ర్యాలీ, సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. టీడీపీ కార్యకర్తలు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలతో కలిసి చెక్‌పోస్ట్ శివాలయం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన కృతజ్ఞతాభినందన సభలో పాల్గొన్నారు. సభలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి గజమాలలు పెట్టి ఘనంగా సన్మానించారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో అన్నమయ్య జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, రాయచోటి జిల్లా కేంద్రానికి అత్యంత అనువైన ప్రదేశం అని, నీటి సౌకర్యం మరియు మౌలిక వసతులు సమృద్ధిగా ఉన్నాయని, జిల్లా ఏర్పాటు కోసం సహకరించిన మంత్రివర్గ ఉపసమితికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల జేఏసీ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, ఏ రాజకీయ పార్టీ చేయలేని విధంగా, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతాభినందన సభ నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా హాజరవడం తమకు మరింత ఉత్సాహాన్నిచ్చిందని తెలిపారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో రాయచోటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు.

## ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలకు...
# పెట్టుబడుల బోర్డు ఆమోదం

**మొదటి పేజీ తరువాయి...**

ఎస్ఐపీబీ నిర్ణయించింది. రూ. వెయ్యి కోట్లకు పైగా పెట్టుబడులకు డెడికేటెడ్ అధికారిని ప్రభుత్వం నియమిస్తుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ పరిధిలో రూ.1.69 లక్షల కోట్ల పెట్టుబడుల పక్రియ మొదల్కొంది. అమరావతి పరిధిలో రూ.87 వేల కోట్లు, తిరుపతి పరిధిలో రూ.73 వేల కోట్ల పెట్టుబడులకు పక్రియ మొదల్కొంది. తాజా సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందిస్తాం. రూ.13.25 లక్షల కోట్లకు సంబంధించి ఎంవోయూలు జరిగాయి. పర్యాటక రంగంలో రూ.21 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయి. విద్యుత్ రంగంలో రూ.4.54 లక్షల కోట్లు, ఇండస్ట్రీస్, కామర్స్‌లో రూ.2.02లక్షల కోట్లు, ఐటీ రంగంలో రూ.1.22 లక్షల కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్‌లో రూ.8,519 కోట్లు, సీఆర్‌డీఏకు సంబంధించి రూ.45 వేల కోట్లు, మారిటైమ్ బోర్డు కింద రూ.1.6 లక్షల కోట్ల మేర ఎంవోయూలు కుదిరాయి' అని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఎనర్జీ సెక్టర్‌లో 40శాతం ఎంవోయూలు జరిగాయని మంత్రి టీజీ భరత్ వ్యాఖ్యానించారు. పోర్టల్‌లో ఎంవోయూలు అప్‌లోడ్ చేశామని ఇవీ ఏ స్థాయిలో ఉన్నాయో ఎప్పటికప్పుడు తెలిసేలా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి వెళ్లే లోపు వీల్కెనన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. జనవరి 18వ తేదీలోగా గ్రౌండ్ చేయడం ద్వారా రూ. 1000 కోట్ల పెట్టుబడి ఏపీకి వస్తే వారికి ఓ ఆఫీసర్ ప్రత్యేకంగా ఫాలోఅప్ అవుతారని చెప్పుకొచ్చారు మంత్రి టీజీ భరత్. ప్రపంచం మొత్తంలో విశాఖపట్నంలో ఏర్పాటు చేసే గూగుల్‌కు ఒక బజ్ వచ్చిందని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో తాము ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మంత్రులు, పారిశ్రామిక వేత్తలు, అధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారని తెలిపారు. విశాఖపట్నం సమ్మిట్‌లో 30శాతం గ్రౌండ్ అయితే ఏపీ అద్భుతాలు సాధించినట్లేనని వివరించారు. ఈ పరిశ్రమలు అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాల్సిందేనని చంద్రబాబు ఆదేశించారని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో కూడా భారీగా ఎంవోయూలు జరిగాయని గుర్తుచేశారు. పెద్దఎత్తున వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు.

## విశాఖ స్టీల్‌పై అప్పుడో మాట.. ఇప్పుడో మాట

**మొదటి పేజీ తరువాయి...**

హయాంలో రైతులకు ఉచిత పంటల బీమా హక్కుగా లభించింది. చంద్రబాబు ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఇన్‌ఫుట్ సబ్సీడీల మాటే ఎత్తరు. ఈ 19 నెలల పాలనలో 17 సార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. రాష్ట్రంలో 84 లక్షల మంది రైతులు ఉంటే 19 లక్షల మందికి మాత్రమే పంటల బీమా ఉందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. బాబు పాలనలో రైతుల జీవితాలు ఛిన్నాభిన్నమయ్యాయి. రూ.1100 కోట్ల ఇన్‌ఫుట్ సబ్సీడీ బకాయిలు ఉన్నాయి. మా హయాంలో హక్కుగా ఉచిత పంటల బీమా ఇచ్చాం. మా హయాంలో ఉచిత పంటల బీమా కింద రూ.7800 కోట్లు ఇచ్చాం. ఉచిత పంటల బీమాకు బాబు ఉరేశారు. బాబు పాలనలో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని జగన్ అన్నారు. ?. రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం గురించి చాలా విషయాలు తెలియాల్సి ఉందన్నారు. నాణెళినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం మొత్తం దేశం వైపు చూడాలని కోరారు. వైసిపి హయాంలో పండుగలా వ్యవసాయం ఉందని చెప్పారు. 62 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో వ్యవసాయం దండుగగా మారిందన్నారు. మొంథా తుపానును చంద్రబాబు, లోకేష్, పవన్‌లే ఆపినట్లు బిల్డప్ ఇచ్చారని విమర్శించారు. తుపాను తర్వాత కూడా రైతులకు న్యాయం చేయలేదు అని చెప్పారు. నష్టపోయిన రైతులకు పైసా సాయం అందించలేదని, పైగా పంట నష్టాన్ని దారుణంగా తగ్గించారని ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్‌పై చంద్రబాబు ఎన్నికల ముందు ఏమన్నారు?.. ఇప్పుడు ఏం మాట్లాడుతున్నారంటూ వైఎస్ జగన్ నిలదీశారు. విశాఖలో ఉక్కుకు గనులు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేశామని.. మా హయాంలో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపేశాం అని వైఎస్ జగన్ వివరించారు. ఉక్కు కార్మికులపై పీడీ యాక్ట్ పెట్టి లోపల వేస్తాడట..! అంటూ చంద్రబాబుపై వైఎస్ జగన్ మండిపడ్డారు.

## ఇప్పుడున్న పరిస్థితుల్లో...
## రిజర్వేషన్లపై జోక్యం చేసుకోలేము

**మొదటి పేజీ తరువాయి...**

సర్పంచి రిజర్వేషన్లు కేటాయించారన్న పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సర్పంచి రిజర్వేషన్లు కేటాయించడం వల్ల తప్పులు దొర్లాయని తెలిపారు. రిజర్వేషన్లు కేటాయించిన చోట సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికల నిర్వహించబోమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. ఎస్ఈసీ వాదనను రికార్డు చేసుకున్న హైకోర్టు.. పిటిషన్లపై విచారణ ముగించింది.

## క్వాంటం టెక్నాలజీలో...
# తెలంగాణ గ్లోబల్ లీడర్

**మొదటి పేజీ తరువాయి...**

అన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా టెక్నాలజీని ప్రమోట్ చేసే పనిలో ఉన్నారు. నీతి ఆయోగ్ కూడా గ్లోబల్ సమ్మిట్ లో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ అన్ని రంగాల పెట్టుబడులు ఆహ్వానిస్తున్నాం. యంగ్ ఇండియా స్టార్టప్ కోసం ఫండిరగ్ చేయాలని నిర్ణయించాం. వేయి కోట్ల రూపాయలతో స్టార్టప్ లను ప్రోత్సహిస్తామని భట్టి విక్రమార్క వెల్లడిరచారు. 'క్వాంటం సిటీ'గా హైదరాబాద్ ను తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'క్వాంటం టెక్నాలజీ'లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో దేశంలోనే తొలిసారిగా 'లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీని రూపొందించామన్నారు. గచ్చిబౌలిలోని 'ఐఐటీ హైదరాబాద్‌లో 'నీతి ఆయోగ్ రోడ్ మ్యాప్ ఫర్ క్వాంటం అండ్ తెలంగాణ క్వాంటం స్ట్రాటజీని గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అప్పట్లో విద్యుత్, ఇంటర్నెట్ లాంటి ఆవిష్కరణలు ప్రపంచం రూపురేఖలు మార్చాయన్నారు. అదే తరహాలో రాబోయే రోజుల్లో క్వాంటం టెక్నాలజీ కూడా అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతుందన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. 'లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీలో భాగంగా రీసెర్చ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సైబర్ సెక్యూరిటీ, లైఫ్ సైన్సెస్ యాక్సిలరేషన్, టాలెంట్ పైప్‌లైన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. కమ్యూనికేషన్, క్వాంటం కంప్యూటింగ్‌లో ఆర్‌అండ్ డీ, ఇన్నోవేషన్స్ ను ప్రోత్సహించేలా రూపొందించిన ఈ పాలసీ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. ఇది కేవలం తమ ప్రభుత్వం రూపొందించిన ఒక పాలసీ మాత్రమే కాదని, క్వాంటం టెక్నాలజీలో దేశానికి దిశా నిర్దేశర చేసే 'డైరెక్షన్' అని అన్నారు. ఈ టెక్నాలజీలో దేశానికి ఒక బెంచ్ మార్క్ సెట్ చేసేలా ప్రత్యేకంగా 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'కు కూడా శ్రీకారం చుట్టామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి స్టార్టప్స్, కొత్త ఆలోచనలకు భరోసానిచ్చేలా 'ఫండ్స్ ఆఫ్ ఫండ్స్'ను ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. 'ఇండస్ట్రీ డే' పేరిట ప్రతి వారంలో ఒకరోజు అధికారులు, ప్రతి నెలలో ఒక రోజు సంబంధిత మంత్రి పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమవుతారన్నారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరిష్కార మార్గాలు, రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై సలహాలు, సూచనలు స్వీకరిస్తారన్నారు.



## భారత్ చేరుకున్న... మన పెద్దన్న

**మొదటి పేజీ తరువాయి...**

మరింత పెంచుకునే అంశంపైనా చర్చలు జరపనున్నట్లు వెల్లడిరచారు. గురువారం వ్లాదిమిర్ పుతిన్ పాలం వైమానిక దళ స్టేషన్‌లో దిగగా ప్రధాని మోదీ ఆయనకు స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు పుతిన్ రాష్ట్రపతిని కలిసేందుకు రాష్ట్రపతి భవన్‌కు వెళతారు. ఉదయం 11.30కు రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పిస్తారు.ఉదయం 11.50 నరేంద్ర మోదీతో సమావేశం.మధ్యాహ్నం 1.50 హైదరాబాద్ హౌస్‌లో సంయుక్త విలేకరుల సమావేశం ఉంటుంది. సాయంత్రం 7.00 గంటలు పుతిన్ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం అవుతారు.రాత్రి 9 గంటలకు ఆయన తన పర్యటనను ముగించుకుని భారతదేశం నుండి బయలు దేరుతారు. పుతిన పర్యటన సందర్భంగా ఢిల్లీలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రోశయ్య, బాల సుబ్రహ్మణ్యం దేశ సంపద

**మొదటి పేజీ తరువాయి...**

బీఆర్ఎస్ లబ్ది పొందే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దేవుళ్ల విషయంలో సీఎం ఒక సామెతగా చెప్పారని దాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. బీఆర్ఎస్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని ఆరోపించారు. హిల్ట్ పాలసీ ద్వారా హైదరాబాద్‌లో సామాన్యులకు భూముల ధరలు అందుబాటులో వస్తాయని మహేష్ గౌడ్ వెల్లడిరచారు. కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ మారుతుందని తెలిపారు. అవినీతికి అలవాటు పడ్డ కేసీఆర్ కుటుంబం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా అవినీతి అని ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ విమర్శించారు. ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభను రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ దయానంద్, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్, జగ్గారెడ్డి, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి నేతలు నివాళులర్పించారు. రోశయ్య వర్ధంతి సందర్భంగా వి.హనుమంతరావును రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ సత్కరించింది. అలాగే రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన పేద విద్యార్థులకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ స్కాలర్ షిప్‌లు అందజేశారు.



## తొమ్మిది మంది మహిళలతో పాటు...
## 18 మంది మావోల మృతి

**మొదటి పేజీ తరువాయి...**

సామగ్రి పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు . ఇదే సంఘటనలో ముగ్గురు డి ఆర్ జి జవాన్లు మృతి చెందారన్నారు . మరో ఇద్దరికి గాయాల య్యాయని తెలిపారు .ఈ ఘటనలో మృతి చెందిన పది లక్షల రివార్డు కలిగిన వెల్ల మొడియం, 8 లక్షలు రివార్డు కలిగిన రైను ఓ యెమ్, సన్ను అవలం, నంద.మూడియం , లల్లు ఎలియాస్ సీతారాం, రాజు పూనెం, కొవ్వాసి కామేష్, తాటి లక్ష్మి, మడివి బండి, సుక్కికుంజం సోమండి, కూరసం చందు, మాసే ఎల్యాస్ శాంతి, మార్కంరీనా, మడివి వ సోని, పద్దం సంగీత అనే వారిని గుర్తించామన్నారు . వీరందరూ పి యల్ జి ఎ రెండవ కంపెనీకి చెందినవారని తెలిపారు . మరో ఇద్దరిని గుర్తించాల్సి ఉందన్నారు. వారి వద్ద వున్న ఎల్ ఎం జి. 1, ఏకే 47లు, 4, ఎస్ ఎల్ ఆర్ 4, ఇన్ సాస్ ఒకటి, 303 రైఫిల్స్ ఒకటి, సింగిల్ షాట్స్ రైపిల్ 4, బిజిఎల్ లాంచర్లు రెండు, మజిల్ లోడింగ్ రైఫిల్ ఒకటి, రేడియో, సేఫ్టీ ఫ్యూజ్,ఫ్యూజ్, మల్టీ మీటర్, హ్యాండ్ గ్రేనే ట్, మావోయిస్టుల డ్రెస్సులు, విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకున్నామ న్నారు. కాగా డి ఆర్ జి జవాన్లు ముగ్గురు మృతి చెందారని తెలిపారు. వారిలో బీజాపూర్ జిల్లా మద్దెడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉస్కా లెడ్ గ్రామ నివాసి మోహన్, దుకారు రామ్ గొండె, సోడి రమేష్ అనే డిఆర్జి జవాన్లు మృతి చెందారని తెలిపారు. మృతి చెందిన జవాన్ల మృతదేహాలను జిల్లా కేంద్రమైన బీజాపూర్ కు తరలించారు. మృతి చెందిన జవాన్లకు ఐజి సుందర్ రాజ్ పట్నా, ఎస్పీ కమలోచన కష్యప్, భూపేంద్ర సింగ్, బీజాపూర్ కలెక్టర్ స%శీ%బిత్ మిశ్రా, బీజాపూర్ ఎస్పి జితేంద్రకుమార్ యాదవ్, ఎస్ టి ఎఫ్ అధికారి రాజనాల, జిల్లా పంచాయతీ అధికారి సందీప్ బల్గా, 210 కోబ్రా బెటాలియన్ కమాండెంట్ అశోక్ కుమార్, 168 బెటాలియన్ కమాండెంట్ ఆర్ఎస్ జహంగీర్,170 బెటాలియన్ కమాండెంట్ రాజా రామన్ తదితరులు మృతి చెందిన డిఆర్ జి, జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించామని తెలిపారు . ఈ ఘటనలో గాయాలైన ఏఎస్ఐ జనార్ధన్ కోరం, సోనా దేవ్ యాదవ్, రాములు హేమ్లా అనే కానిస్టేబుల్ ను హెలికాప్టర్లో బీజాపూర్ జిల్లా కేంద్రానికి తరలించి మెరుగైన చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు.

## రాజకీయాల్లో గెస్ట్ పాత్రను పోషిస్తున్న జగన్

**అమరావతి డిసెంబరు 4 (భద్రాద్రి న్యూస్):**

అబద్ధాలకు అంబాసిడర్‌గా వైఎస్ జగన్ వ్యవహరిస్తున్నారని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపణలు గుప్పించారు. రైతులను ఎవరు ఆదుకున్నారో చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అసెంబ్లీకి వస్తే కదా సమస్యలు తెలిసేదని అన్నారు. గెస్ట్‌లాగా వచ్చి విమర్శలు చేయడం కాదని జగన్‌కు చురకలు అంటించారు. వైఎస్ జగన్ చేస్తున్న నీచ ఆరోపణల గురించి రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అవగాహన ఉందని మంత్రి స్పష్టం చేశారు. కేవలం 18 నెలల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, జగన్ ఐదేళ్ల పాలనలో చేసిన అబద్ధాలను బట్టబయలు చేసిందని అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వని జగన్ మాట్లాడే అర్హతే లేదని మంత్రి తేల్చిచెప్పారు. గత ప్రభుత్వంలో 1,674 కోట్లు ధాన్యం బకాయిలు చెల్లించకుండా వదిలిపెట్టగా, కూటమి ప్రభుత్వం ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించిందని పేర్కొన్నారు.

# నిరుపేదలకు సేవా చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

**- జనరల్ బాడీ మీటింగ్ లో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ జగదీష్ వెల్లడి**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 4 (భద్రాద్రి న్యూస్):** నిరుపేద కుటుంబాలకు గూడు,తిండి,విద్య,వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు చేపట్టిందని క్లబ్ ప్రెసిడెంట్,మమత సూపర్ స్పెషాలిటీ ప్రొఫెసర్ డాక్టర్ జగదీష్ అన్నారు.గురువారం ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్ లో ఉన్న లయన్స్ క్లబ్ కార్యాలయంలో సభ్యులతో జనరల్ బాడీ సమావేశం ను నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ,ఇప్పటి వరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో 50 విభిన్న సేవా కార్యక్రమాలు నిర్వహించి,నిరుపేదలకు తమ వంతుగా సేవ చేసినట్లు పేర్కొన్నారు.మహిళలకు కుట్టుమిషన్లు,నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం,బ్లడ్ క్యాంపులు ఇతరేతర వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.మున్ముందు కూడా సభ్యుల సహకారంతో మరింత సేవ చేయదల్చినట్లు తెలిపారు. క్లబ్ గవర్నర్ ఆదేశాల మేరకు అన్నదానం,టీచర్స్ డే,మదర్స్ డే వంటి కార్యక్రమాల పలువురి సేవను గుర్తించి సన్మానించడం జరిగిందన్నారు.ఈసందర్భంగా ఇరువురి మహిళలకు కుట్టు మిషన్లను లయన్స్ క్లబ్ ద్వారా పంపిణీ చేశారు.క్లబ్ కు ఆర్థిక చేయుతను అందించే వారిని,కొత్తగా సభ్యులుగా చేరిన పలువురికి మెమోంటోలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ జనరల్ బాడీ మీటింగ్ లో సెక్రెటరీ నాగేశ్వరరావు,




ట్రెజరర్ దుర్గాప్రసాద్, సీనియర్ సభ్యులు విశ్వేశ్వరావు,డిపి రావు, రాఘవ రెడ్డి,డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు,డాక్టర్ కిషన్ రావు,గోంగూర వెంకటేశ్వరరావు(జీవి), కంభంపాటి నారాయణ,ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రెటరీ సోమ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ వీరయ్యకు ఆత్మీయ సన్మానం





**వరంగల్, డిసెంబర్ 4 (భద్రాద్రి న్యూస్):-** పెరిక కులస్తులు ఐక్యంగా ఉంటే అభివృద్ధి సులభమని, ఆ దిశగా తెలంగాణ పెరిక కుల పెద్దలు ఆలోచన చేయాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. కాకతీయ యూనివర్సిటీ లో జరిగిన కార్యక్రమానికి హాజరైన వీరయ్యను కాకతీయ యూనివర్సిటీ జర్నలిజం విభాగాధిపతి సంగని మల్లేశ్వర్ తన ఇంటి వద్ద గురువారం ఏర్పాటు చేసిన మర్యాదపూర్వక సమావేశంలో పెరిక కుల పెద్దలతో ఆయన మాట్లాడారు. సేవే ప్రధాన లక్ష్యంగా వికలాంగుల సంక్షేమం కోసం ఎన్నో జి ఓ లను తీసుకొచ్చి, ఎంతో మందికి మేలు చేస్తున్నానని, పెరిక కులస్తులకు కార్పొరేషన్ సాధనలో కూడా నా వంతుగా కృషి చేశానని, రాజకీయంగా ఎంతో చైతన్యం చెందిన పెరిక కులస్తులు ఐక్యంగా కొనసాగితే నా వంతుగా సహకరించి ప్రభుత్వం తరపునుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో తెలంగాణ పెరిక సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారు చింతం లక్ష్మీనారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆక రాధాకృష్ణ, రాష్ట్ర అధికార ప్రతినిధి సాయిని నరేందర్, రాష్ట్ర నాయకులు అప్పని సతీష్, చింతం ప్రవీణ్ కుమార్, దిడ్డి ధనలక్ష్మి, ముడిదే వెంకటేశ్వర్లు, సందేశాని నరేష్, అచ్చె పరమేశ్వర్, బొల్ల వీరప్రసాద్, డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, బెడిదే అనిల్, బెడిదే వెంకన్న, దొంగరి శ్రీనివాస్, బోలుగొడ్డు శ్రీనివాస్, సంగని నాగార్జున, శ్రీరామ్ వీరయ్య తదితరులు పాల్గొని వీరయ్యకు శాలువాలు కప్పి సత్కరించారు.

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శనీయం

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ప్రతినిధి ,డిసెంబర్ 04 (భద్రాద్రి న్యూస్):** మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో నిర్వహించిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. కొణిజెటి రోశయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక, రవాణ, గృహ నిర్మాణం, వాణిజ్య పన్నుల, విద్య, వైద్య శాఖ మంత్రిగా సేవలు అందించారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొంత కాలం సేవలు అందించారని, అలాగే తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసారని తెలిపారు. మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, గిరిజన



సంక్షేమ శాఖ డిడి విజయలక్ష్మి, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, తహసిల్దార్ లు, ఎఫ్ఆర్ఓలు, పాల్గొన్నారు.

# ధరావత్ హేమలత బాలాజీ నామినేషన్‌కు గ్రామస్తుల ఊరేగింపుతో ఘన స్వాగతం

**- పొల్లంపల్లి సర్పంచ్ పదవికి అంగరంగ వైభవంగా నామినేషన్**



**కారేపల్లి, డిసెంబర్ 4 (భద్రాద్రిన్యూస్):** పొల్లంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి ధరావత్ హేమలత బాలాజీ నేడు అంగరంగ వైభవంగా నామినేషన్ దాఖలు చేశారు. పోలంపల్లి నుంచిభాగ్యనగర్ వరకు సాగిన భారీ ర్యాలీలో గ్రామస్తులంతా ఒక్కటై పాల్గొన్నారు. మహిళలు, యువత, రైతులు, పెద్దలు, శ్రేయోభిలాషులు, పాత్రికేయులు ఎవరు వారిగా హేమలతకు తమ మద్దతును గట్టిగా వెలిబుచ్చారు. ర్యాలీ మొత్తం గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. నామినేషన్ అనంతరం హేమలత బాలాజీ మాట్లాడుతూ నేను మీ ఊరి ఆడపడుచును మన గ్రామంలో అభివృద్ధే నా లక్ష్యం. కులమతాలకు అతీతంగా, అందరి సహకారంతో పొల్లంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను" అని గ్రామ ప్రజలకు నమస్కారం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ధరావత్ బద్రు నాయక్, గుగులోత్ కళ్యాణ్ నాయక్, గుగులోత్ నవీన్ నాయక్, గుగులోత్ లక్ష్మణ్, లావుడియా రమేష్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి హేమలత అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపారు. అలాగే వార్డ్ సభ్యులుగా లావుడియా రమేష్, గుగులోత్ సర్వం, అజ్మీర సంపత్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో ప్రత్యేకంగా హేమలతకు తమ మద్దతును ప్రకటించిన గ్రామ పెద్దలు గుగులోత్ జగ్గయ్య నాయక్, ధరావత్ ఆలు, జరపల మంగ్య, జరుపల ధోని నాయక్, జరుపల దేవ, గుగులోత్ రాంసింగ్, ముని రామ్. గ్రామం కదలికలోకి వచ్చిన ఈ నామినేషన్ ర్యాలీతో ఎన్నికల హోరు మరింతగా రగిలిపోయింది.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 4 (భద్రాద్రి న్యూస్):** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సందర్శించారు. సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రుద్రాక్షపల్లి, గంగారాం, బేతుపల్లి నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ సందర్బంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలన్నారు

# ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలందించారు

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**పాల్వంచ, డిసెంబర్ 4 (భద్రాద్రిన్యూస్):** ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలు అందించారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య నాల్గవ వర్ధంతి సభను ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తు కోసం కొణిజేటి రోశయ్య ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ జన సందోహం మధ్య బానోత్ హీరాలాల్ నామినేషన్

**- భాగ్యనగర్ తండాలో ఎన్నికల ఉత్సాహం**



**కారేపల్లి, డిసెంబర్ 4 (భద్రాద్రి న్యూస్):** సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో గురువారం నామినేషన్ల ప్రక్రియ సందడిగా కొనసాగింది.? పార్టీల నాయకులు డప్పుల మ్రోగింపులతో, భారీ ర్యాలీలతో గ్రామంలో జనసందోహాన్ని సృష్టించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ హిరాలాల్ ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ అనంతరం హిరాలాల్ మాట్లాడుతూ ు "వైరా ఎమ్మెల్యే శ్రీ రాందాస్ నాయక్ గారి సహకారంతో భాగ్యనగర్ తండాను మండలంలోనే అభివృద్ధి కేంద్రంగా మార్చేందుకు కట్టుబడి ఉన్నాను. గ్రామ ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలను గుర్తించి, ప్రత్యేక నిధులను తీసుకురావడం ద్వారా పూర్తి స్థాయి అభివృద్ధిని సాధిస్తాను. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తాను" అని తెలిపారు. అలాగే గ్రామస్తులు, కాంగ్రెస్ అగ్రశ్రేణి నాయకులు, ముఖ్య కార్యకర్తలు భారీ సంఖ్యలో హిరాలాల్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని ఆయనకు తమ మద్దతును ప్రకటించారు. శాసనసభ్యుడు రాందాస్ నాయక్ మార్గనిర్దేశకత్వంలో తాము కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నామని గ్రామస్తులు అన్నారు. నామినేషన్‌ల వేడుకతో భాగ్యనగర్ తండా గ్రామంలో ఎన్నికల ఉత్సాహం మరింత పెరిగింది.

# గ్రామ పంచాయతీ తొలివిడత నామినేషన్లు షురూ





**వైరా, నవంబర్ 27,(భద్రాద్రి న్యూస్) :** వైరా నియోజకవర్గ కేంద్రంలో ఉన్న వివిధ మండలాలలో గ్రామపంచాయతీలకు తొలి విడత నామినేషన్లు గురువారం షురూ అయ్యాయి. మూడు రోజులపాటు జరగనున్న ఈ ప్రక్రియ ఈనెల 30న స్క్రూటీని చేయనుండగా, డిసెంబర్ 3 వరకు నామినేషన్ విత్ డ్రాకు అవకాశం ఉన్నదని ఎలక్షన్ కమిషన్ తెలిపింది. ఈ నామినేషన్ ప్రక్రియ వివిధ గ్రామాలలో ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ, వైరా ఎస్సై రామారావు ఆర్వో, ఎఆర్వో, వైరా మండల ఎంపీడీవో సక్రియ, గ్రామ పంచాయతీ కార్యదర్శిలు కిరణ్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు

# భక్తి రసమయంగా కారేపల్లి, అయ్యప్ప పీఠం ఇరుముడి మహోత్సవం

**- ప్రెస్ క్లబ్ ప్రారంభించిన అన్నదానం ఆకర్షణీయంగా నిలిచింది**



**కారేపల్లి, డిసెంబర్4 (భద్రాద్రి న్యూస్ ):** కారేపల్లి సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఉన్న అయ్యప్ప పీఠం ఆధ్వర్యంలో గురువారం ఇరుముడి వేడుకను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మొత్తం 35 మంది అయ్యప్పమాలధారులు ఇరుముడి కట్టుకొని శబరిమళ యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా అయ్యప్ప పీఠం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు పగడాల నాగేశ్వరరావు, తేళ్ల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరపతిరావు, మేదరి వీరప్రతాప్ (టోనీ) ప్రారంభించారు. అయ్యప్పమాల ధరించడం ద్వారా మంచి నడవడిక, క్రమశిక్షణ, ఆత్మ నియంత్రణ అలవడుతుందని వారు పేర్కొన్నారు. అలాగే నిత్య అన్నదానానికి సహకరించిన ఓరుగంటి రంగనాథ్, మేదరి వీరప్రతాప్ (టోనీ)లిలను ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో గురుస్వాములు పాలిక సారయ్య, గుగులోత్ రాందాస్, సంగు సాయి, కేతిమళ్ల శ్రీను, పాలిక శ్రీను, కట్ట రమేష్, దంతాల వెంకట్, పాలిక రమేష్, జిట్టబోయిన శ్రీను, ముక్కా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దిష్టిపై తెలంగాణ నాయకుల దాష్టీకం ఆపాలి


**- దువ్వ నవీన్, ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి**




**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 04 (భద్రాద్రి న్యూస్) :** నారాయణపురం :ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏదో సందర్భంలో అన్న దిష్టి అనే పదాన్ని పట్టుకొని కొందరు తెలంగాణ నాయకులు కేవలం వారి స్వార్థపూరిత రాజకీయ కుట్రలో భాగంగా అనుచిత వ్యాఖ్యలుగా చిత్రికరించి రాజకీయంగా లాభం పొందాలని చూస్తున్నారని ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ దువ్వ నవీన్ పత్రికా సమావేశంలో తెలియజేసారు.అంతే కాకుండా పవన్ కళ్యాణ్ పై తెలంగాణ నాయకులు చేస్తున్న ముకుమ్మడి దాడిని ఆమ్ ఆద్మీ పార్టీ తరపున ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

# సింగరేణి మండలంలో నామినేషన్ కేంద్రాలపై అడిషనల్ కలెక్టర్ శ్రీజ దృష్టి

**- అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు**



**కారేపల్లి, డిసెంబర్4( భద్రాద్రి న్యూస్) :** సింగరేణి మండలంలో జరుగుతున్న మూడో విడుత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ ా ౦ ౦ ౦ ా ౦ ౦ ౦ సమీక్షించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలు, నామినేషన్ల స్వీకరణ విధానాన్ని ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ఎవరికీ ఇబ్బందులు కలగకుండా సాగేందుకు అధికారులు ప్రతి అంశంపై కచ్చితంగా దృష్టి పెట్టాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో మల్లె రవీంద్ర ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.